తల్లిమనసు

— జాగర్లమూడి రాధారాణి

ప్రొద్దు పొడిచి బారెడెక్కినా, ఆ యింటి పొయ్యి లోంచి పిల్లి లేవలేదంటే—వక్కింటి ఆదెమ్మకు వండు గొచ్చిందన్నమాట!

ఇరుగు-పొరుగు ఇబ్బంది పడుతుంటే—

ఇల్లెక్కి విలపించే జాలిగుండె ఆదెమ్మది.

సాటి వనితలకు సానుభూతి వంపిణీ చేయడానికీ, తను వున్నేనని గట్టి నమ్మకం ఆమెకి.

కాకపోతే—కోడలు పిల్ల తెచ్చిన కాఫీని కాలదన్ని వరగడువున పాచివళ్ళతో శాంతమ్మని పరామర్శించడాని కొస్తుందా?

"మొన్ననగా తంతి కబురు విని, తన్నినబంతల్లే దూనుకెళ్ళిన మొగుడు—యింకా తిరిగిరాలే దంటే..."—ఆదెమ్మెనోట తిట్లు రాలివడకముందే—"వ చ్చేస్తున్నారుట పిన్నీ! ఇప్పుడే కబురొచ్చింది"—అంటూ పెదవులపై చిరునగవును వులుముకుంది శాంతమ్మ.

కీడును శంకించటంలో ఆదెమ్మది అందెవేసిన చెయ్యి.

శాంతమ్మ భర్తకు తంతి కబురు వచ్చిందనగానే, టామ్ టామ్ వేసింది వూరంతా తిరిగి—"ఆస్పత్రిలో వాళ్ళమ్మాయికి ఆపరేషన ట" అని.

మర్నాడే వల్లవి మార్చేసింది—"డాక్టర్లు లాభంలేద న్నార ట" అని.

ఇంత తొందరగా 'కీడు'ను గ్యారంటీ చెయ్యడానికి ఆదెమ్మకు ఆత్మబలం ప్రసాదించిన ప్రాణి గురించి యిక్కడ మనం చెప్పుకోవాలి.

అలనాడు నిర్మల అత్తారింటికి బయల్దేరిన అప్ప గింతలవేళలో—గోడవార నక్కినక్కి బుడుంగున యింట్లోకి దూరిపోయిన బుజ్జిపిల్ల ఆదెమ్మ జోస్యానికి ఆధారం.

ఆ యింటి తల్లీకూతుళ్ళకి ఆ బుజ్జిపిల్లంటే ఎంత ముచ్చటో—వక్కింటి ఆదెమ్మకి అంత ఎలర్జీ!

ఆ మాటకొస్తే—ఆ వూళ్ళో ఆ తల్లీకూతుళ్ళ మినహా ఆదెమ్మ వాదాన్ని కాదనేవాళ్ళెవరు?

"నా మాట విని అప్పగింతలాపేసి ముహూర్తం మార్చించు. ఆ బుజ్జిని యింట్లోంచి తన్ని తగలెయ్—" అంటూ ఆనాడే శాంతమ్మ చేవి కొరికి చీకొట్టించుకున్న పెద్ద పేరంటాలు ఆదెమ్మ.

అంతవరకు ఆదెమ్మ మాటకెదురుండేది కాదు ఆ వూళ్ళో!

ఆ తల్లీకూతుళ్ళు ఆకాశం నుంచి వూడివడ్డవాళ్ళేంకా దు; ఆదెమ్మనెదుర్కోడానికి.

అపూర్వమైన ఒక సంఘటన వాళ్ళిద్దర్నీ ఆదెమ్మకు ప్రత్యర్థులుగా మార్చివేసింది. ఆ సంఘటన కూడా ఆనాటి ప్రొద్దుటే జరిగింది.

అభ్యంగన స్నానం చేసికడిగిన ముత్యంలా కళకళలా డుతూ, అద్దం ముందుకెళ్తున్న నిర్మల కాళ్ళకు బ్రేకు వేసింది బుజ్జి.

కాళ్ళకి చుట్టుకోవడం దానికలవాటే! నిత్యం నిర్మలను రానుకువూనుకుతిరుగుతూ పులకించిపోతుంది.

ప్రయాణపు తొందరలో దాన్ని తన్నేసి ముందుకు అడుగువేసిన నిర్మలకు మూర్ఛవచ్చింత వనైంది.

వడగెత్తిన నల్లత్రాచుపైకి ముంగినలా దూకింది బుజ్జి.

నిర్మల కేకవిని శాంతమ్మ వరుగెత్తి వచ్చేలోగా పారిపో యింది పాము.

నలుగురికి తెలిస్తే అపశకునం అంటారని ఏమీ జరగనట్లే ఉండిపోయారు తల్లీకూతుళ్ళు.

"అంతా క్షేమమేనని కబురొస్తే—ఆ కన్నీళ్ళెందుకే శాంతా!"... అంటూ దగ్గరకొచ్చిన అదెమ్మ మొహంలోకి చూడలేక తల తిప్పేసుకుంది శాంతమ్మ.

"నాకు తెలుసే అమ్మాయ్! ఆ ముదనష్టపు పిల్లి ఎదురొచ్చిన్నాడే అనుకున్నా—ఏదో జరక్క తప్పదని. గడ్డిచ్చేవేళ, బిడ్డిచ్చేవేళ—అని వూరికే అన్నారా! ముహూర్తం మార్చించవే తల్లీ అంటే విన్నావుకాదు. ఇప్పుడే మైందో చూడు"

"ఎంత దుర్భరమైన దుర్వార్త మోసుకొచ్చిందో—దాన్ని తనెంతో నిబ్బరంగా భరించాలో—అంచనావేసు కుంటోంది శాంతమ్మ.

"మా మేనత్త కూతురి అల్లుడుగారి మేనల్లుడిది మీ నియ్యాలవారివూరే! నిన్న బస్తీకెళ్ళిన మనూరితలారి వాడికి కనబడి—వంతులుగారి మీద అదేనే—మీ ఆయనమీద బోల్డంత జాలివడి కన్నీళ్ళు పెట్టుకున్నా ట్ట"

శాంతమ్మ అంతరాత్మనడిగి తెచ్చుకొన్న మేకపోతు గాంభీర్యం నీరుకారిపోతోంది. అదెమ్మ నోట వెలువడుతు న్న ఒక్కొక్కమాట ఒక్కొక్క పిడుగై ఆమెను దెబ్బతీస్తు న్నాయి.

"నిజమెంతో అబద్ధమెంతో ఆ దేవుడికే తెలియాలి. కొంతకాలంగా నీ కూతురు అల్లుడు కలుసుకోవడం లేదట...?"

"అంటే?"... నిరసన స్వరంతో అడిగింది శాంతమ్మ. "ఏమోనమ్మా! అన్నెంపున్నెం ఆ భగవంతుడికెరుక! ఎవరి మంచం వారిదట, ఎవరి కంచం వారిదట"

ఇంతకాలం పొగ లేవకుండా తను దాచిపెట్టిన ఈ నిజం... యిప్పుడు అదెమ్మ చెవిలో పడి, ఆమె నోటిలో మెరుగులు దిద్దుకొంటోందంటే— ఏదో కీడు మూడింద న్న అభిప్రాయానికి వచ్చేసింది శాంతమ్మ.

రేట్లో తలదూరి, రోకటిపోటుకు భయపడ్డందేనికని కాబోలు— "ఇహ చెప్పండి" అంది చెవులురిక్కించి.

"ఏం చెప్పనే అమ్మాయ్! ఇస్తామన్న కట్నం ఇవ్వకపో తే—మీ అల్లుడు మంచోడుగనక ఇన్నేళ్ళాగేడు. ఇంకొక డైతే..."

"అడిగిన కట్నం కాదనకుండా, అనాడే యిచ్చాం. పేకాటలో డబ్బు తగలేసి అప్పులపాలయ్యాడంటే—ఐ దువేలు ముట్టజెప్పేం..." అంది శాంతమ్మ.

"మీరేమిచ్చారో—వాళ్ళేంపుచ్చుకున్నారో మాకేం తె లుసె అమ్మాయ్."

"మరి... మీకు తెలిసిందేమిటో?"

"అది చెప్పడానికేగా, అదరాబాదరా అయినదాని వని లగెత్తుకొచ్చాను"—అంటూ శాంతమ్మకు దగ్గరగా నడిచింది అదెమ్మ.

అక్కడమూడో మనిషెవరూ లేకపోయినా, బ్రహ్మ రహస్యం చెబుతున్నట్టు, శాంతమ్మ చెవిలో గుండునూదు లు నాటింది.

వనిత మాటల కొలువు-153

సరైన సమాధానం :

మ 1	త్స్య	గం 2	ధి		మే 3	ఘ	ము
స		డ		మూ 4	ల		
జ 5	ప 6	ము			మా 7	రా 8	జు
స 9	జ్ఞ	లు		ఆ 10	డు	ట	
త					ట		నె 11
త 12	ము 13	ల	పా 14	కు 15		ఏ 16	ల
గ 17	ద		లే 18	డి			రా
	ము 19	దు	రు		తా 20	రా	జు

ఈ సమాధానంతో సరిపోయే సమాధానం రాసిన వారు ఎక్కువ మంది వుండడం వల్ల వారిలో పది మంది పేర్లు లాటరీ పద్ధతిలో తియ్యడం జరిగింది. ఆ విధంగా బహుమతికి అర్హులైన వారు :

1. ఎమ్. అన్నపూర్ణ, తెనాలి 2. కె. భారతి, బొంబాయి 3. కె. విజయ, సిరినన్న 4. ఎమ్. సుగుణ, నాగపూర్ 5. ఏ. రాజరాజేశ్వరి, విశాఖ పట్నం 6. పి. అన్నపూర్ణ, విజయవాడ 7. టి. స్వర్ణలత, వరంగల్ 8. సి హెచ్. సరోజ, కోసూరు 9. కె. లక్ష్మీప్రియ, నాగర్‌కర్నూల్ 10. కె. మీనాదేవి, యలమంచిలి.

బహుమతి మొత్తం రూ. 200 లు వీరికి సమానంగా పంచి, అందజేస్తున్నాము.

వీరుకాక సరైన సమాధానం రాసిన తక్కిన వారు:

1. పి. వాణి, వరంగల్ 2. కె. లక్ష్మీతులసి, నందివెలుగు 3. ఏ. మీనాక్షి, హైద్రాబాదు 4. డి. శారద, జూలూరు పాడు 5. డి. శ్యామల, జూలూరుపాడు 6. బి. గంగాదేవి, ఎట్టయాపురం 7. టి. హేమలత, గుర్రూరు 8. పి. అనసూయ, గిద్దలూరు 9. పి. త్రిజ, కర్నూలు 10. ఏ. హైమవతి, నందివెలుగు.

అదెమ్మ చెప్పిందే నిజమైతే—అంతకంటె గరళం తాగటం మేలు—ఏకన్నతల్లికైనా!

కానీ—ఆమెకు తెలుసు; అది నిజంకాదని. అదుగో పొగ అంటే—ఇందుగో సెగ—అనేరకం అదెమ్మ.

అనలేంజరిగిందో—ఆ తలారివాడినడిగితే తెలిసో తుందనుకుని, అదెమ్మను సాగనంపి యింటికి తా ళంపెట్టి బయల్దేరింది శాంతమ్మ.

ఆమెను చూడగానే, తప్పుచేసినవాడిలా తలొంచుకు న్నాడు తలారి రామన్న.

అదెమ్మ వానన చూపించిన చేబ్రోలు పొగాక్కాడకాశవ డి నోరుజారేడుగాని, తనకైతాను ఎవ్వరికీ చెప్పవలసిన విషయంకాదది.

"నా బిడ్డ కథ ముందుగా, నాకే చెప్పేవుంటే బా గుండేది రామన్నా"

"తప్పయిపోయిందమ్మా"

"అతనేంచెప్పేడు నీకు?"

"వంతులుగారికీ, అల్లుడుగారికీ ఏదో గొడవైందంట! అమ్మాయిగార్ని బైటికినెట్టేరంట! పెద్దమనుషులు చేరి అల్లుడుగార్ని చివాట్లేశారంట! తర్వాతేంజరిగిందో తనకి తెలియదంట! ఆ రోజే ఆయన పట్నం వచ్చేశాడంట"

"ఇంతేనా? ఇంకేమన్నా చెప్పేవా అదెమ్మకి?"

"దేవుడు సాక్షిగా—యింతేనమ్మా"—వొట్టేసి చెబు తున్న రామన్న మొహంలో నిజాయితీ కనిపించిందామె కి.

ఆడజాతికేదో శాపంకాకపోతే—అదెమ్మలాంటి దానినోట పురుగులు పడకపోవడం ఏమిటి!

తనకీ, తన బిడ్డలకీ లేనిశీలం—ఇతరులకెందు కుండాలన్న కక్ష కాకపోతే, ఎందుకీ దుష్ప్రచారం!

కర్మకాలి ఒక నీచుడికి ఇల్లాలైనంతమాత్రాన, తనబి డ్డపై అభాండం వెయ్యడమేనా!

నిర్మలంటే నిర్మలే తనబిడ్డ.

అదెమ్మ కూతుర్లాగ.... బరితెగించి...ఛీ...ఛీ! రామ రామ! కాలమెంత మారిపోయింది!

శీలాన్ని శిలువవేసే స్వాతంత్ర్యం పతితలకిచ్చిన యీ ప్రపంచాన్నేమనాలి? పరువుకోసం పరితపించే తమలాంటి వాళ్ళని పరిహసించే—యీ సమాజాన్నేం చెయ్యాలి?

నిప్పులాంటి నిజం వెల్లడయ్యేలోగా, అదెమ్మ లేపిన అబద్ధాలపొగ వూరంతా వ్యాపించి, అమ్మలక్కలు బజా రుకెక్కించే ప్రమాదాన్ని వూహించిన శాంతమ్మ—వచ్చి నదారి వదిలిపెట్టి, హరిజనవాడలోంచి వాగు దరిచేరి, చుట్టుతిరిగి ఇంటి ముఖం పట్టింది.

పిచ్చిమాలోకం కాకపోతే—బర్రె చచ్చిందన్న కబురు కోసం రాబందులు మీనమేషాలు లెక్కిస్తాయా!

వంతులుగారు బన్సు దిగేడనగానే, ఇంటికొక్కశాల్తీ వీధిలోకొచ్చింది.

పీక్కుపోయిన దవడలు; లోతుకుపోయిన కళ్ళు!

మూర్తీభవించిన శోకంలా, చంకలో రెండేళ్ళ పాపతో, అడుగులో అడుగువేస్తూ—నడుస్తున్న వంతులుగారి వెంట కోలాహలంగా, కుతూహలంగా జనం.

ఎవరెవరో పలకరిస్తున్నారు. ఏవేవో ప్రశ్నలడుగుతు న్నారు. అన్నింటికి జవాబుగా కన్నీటి చుక్కల్నేరాల్చుతు న్నారాయన.

అల్లంత దూరాన ఆయన్నిచూడగానే పెల్లుబికిన దుఃఖంతో పెద్దపెట్టున కేకపెట్టింది శాంతమ్మ.

అంతే...

అర్ధరాత్రి న్నుహ వచ్చిందామెకి.

ఇల్లంతా చీకటి.

నమీపం నుంచి మాటలు వినిపిస్తుంటే—ఆలకించ సాగింది.

"అమ్మా నిర్మలా! నిన్ను కటికివాడికప్పగించిన యీ కన్నతండ్రి కసాయివాడు కాదమ్మా! కేవలం పిరికివాడు. లోకానికి జడిసి గర్భశోకం తెచ్చుకున్న పిచ్చివాడు.

"నిన్ను వాడు బైటికిగెంటినప్పుడు... నువ్వు—వద నాన్నా—అని బయలుదేరినప్పుడు—నేను పెద్దల మాట పెడచెవిన పెట్టివుంటే—నువ్వు మాకు దక్కేదాని వే తల్లీ! కానీ... తర్వాత యీ లోకం పోయేపోకడ నీకేం తెలుసమ్మా? బ్రతికుండగా చితిపేర్చేస్తుందమ్మా యీ లోకం. కన్నకూతురి కాపురం తీసినవాళ్ళమై మేము,

మొగుణ్ణొదిలిన ఆడదిగా నువ్వు—తలవంచి బ్రతకడాన్ని తలచుకొని పెద్దలమాటకు తలవంచాను తల్లీ!"

వసిపిల్లాడిలా వెక్కివెక్కి ఏడుస్తున్నారాయన.

"తాతయ్యా... తాతయ్యా—అమ్మేది?"—అడిగింది పావ.

"అమ్మా! నిర్మలా! అంతమాట అనకమ్మా! నిన్ను చిత్రవధచేసి చంపిన ఆ రాక్షసుడిపై కక్ష తీర్చుకోలేక కాదమ్మా! ఇదుగో యీ వసికందు భవిష్యత్తు కోసం రాజీపడి వాడిని వదిలేసేను తల్లీ! అంతేకాదమ్మా—వూరంతా యేకమై నిలిచింది వాడివెనుక. నీ శీలంపై అపవాదువేసి, ఆత్మహత్యగా ప్రచారం చేస్తామని భయపెట్టేరు తల్లీ! పోయినకూతురు తిరిగారాదు. ఉన్న మనుమరాలి పేర యాభైవేలు బ్యాంకులో వేయిస్తాం. పోలీసుకేసు పెట్టనని ఒప్పేసుకో—అని ఒత్తిడిచేసి ఒంటరివాడినైపోయి తలవొగ్గేసేను తల్లీ'

ఎంత పిలిచినా పలకని తాతయ్య కలవరింపులకు జడుసుకుంది కాబోలు—గుక్కపట్టింది పావ.

అందాక భర్త మాటలను ఆలకిస్తూ—తన కూతురి కేంజరిగిందో అవగాహనచేసుకున్న శాంతమ్మ ఆదిశక్తియై లేచింది.

ఏడుస్తున్న పావను భుజానవేసుకుని, సుడిగాలిలా గడవదాటింది.

• • •

ఆదెమ్మకు మళ్ళీ వండుగైందా రోజు.

భార్య మనుమరాలు ఏమయ్యారో తెలియక కుమిలిపోతున్న బడివంతులుగారికి పాఠం బోధించసాగిందామె.

"నువ్వయినా—నా మాట విని, ఆ పాడుపిల్లని పొయ్యిలోంచి లేపి బైటకుతరిమేసేయ్ నాయనా!" అంటూ కర్రవుల్ల అందించిందాయనకి.

కన్నకూతుర్నే లోకుల తృప్తికోసం కసాయివాడికి కానుకగా అర్పించిన వంతులుగారికి పిల్లి ఒక్క లెక్కా!

అల్లుడి మీది కసినంతా పిల్లి మీద ప్రయోగించాడో లేదా—ప్రత్యక్షమైంది శాంతమ్మ పోలీసుబలగంతో. యాభైవేలకు కూతురి ప్రాణాన్ని అమ్ముకున్న నేరానికి వంతులుగార్ని అరెస్టుచేసేరు పోలీసులు.

అది కూడా పిల్లివల్ల వచ్చిన కీడేనని ప్రచారం చేయసాగింది ఆదెమ్మ.

"నా బిడ్డ ప్రాణానికి తన ప్రాణం అడ్డేసిన పిల్లి చెడ్డదా? యాభైవేలకు నా బిడ్డ ప్రాణాన్ని అమ్మేసిన ఆయన మనసుదొడ్డదా?" అని ఆదెమ్మను నిలదీసింది శాంతమ్మ.

"ఏమోనమ్మా! చేతులారా మొగుణ్ణి పోలీసులకప్పగించిన పతివ్రతను చూశానింతకాలానికి"—అంటూ మూతి విరిచింది ఆదెమ్మ.

"అక్కడ వాళ్ళ వూరంతా ఏకమై నా బిడ్డను చంపినవాడికి అండగా నిలిస్తే—ఇక్కడ నేనొక్కదాన్నయినా, ఎదిరించకపోతే, రేపు నువ్వే—డబ్బు కోసం రాజీపడ్డామని టామ్‌టామ్ వేస్తావు పిన్నీ! ఆ భయంతోనే యీ సాహసం చేశా"నంటూ, భర్తకు వీడ్కోలిస్తున్న శాంతమ్మను విస్తుపోయిచూచింది వూరంతా.

□

కార్తీక పౌర్ణమికి ముగ్గులు





ఈ ముగ్గుకి పద్నాలుగు చుక్కలు, పద్నాలుగు వరుసలు పెట్టుకుని, చిత్రంలో చూపినట్లుగా కలుపుకోవాలి. వీటిని రంగు రంగుల రంగోలీపొడితో తీర్చిదిద్దితే, కార్తీక పున్నమి మీ ముంగిట కళకళలాడుతుంది.





పన్నెండు చుక్కలు, పన్నెండు వరుసలు పెట్టుకుని చిత్రంలో చూపినట్లుగా కలుపుకోవాలి. కావలసిన రంగుల్లో కాస్త చమ్కీపొడి కలిపి ఈ ముగ్గులు తీర్చిదిద్దితే ఆకర్షణీయంగా వుంటుంది.

—శారద